జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్

STATE ROUNDUP

శనివారం | 30 | ఆగస్టు | 2025 | పేజీలు: 10




## ప్రతి విద్యార్థిని ఉత్తమ విద్యార్థిగా

# తీర్చిదిద్దాలి

### బాలుర వసతి గృహాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి



**మహేశ్వరం, ఆగస్టు 29,(ప్రజా జ్యోతి):** ప్రతి విద్యార్థిని ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దాలని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లోని విద్యా భారతి విజ్ఞాన కేంద్రం సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించినటువంటి బాలుర వసతి గృహం ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి హాజరై ..మిగతా 2లో





## భారీ వర్షాల నేపథ్యంలో నిండుకుండలా మారిన గండిపేట

# జలాశయం

- జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1790 ఫీట్లు 3.9 టిఎంసిలు
- ప్రస్తుత నీటిమట్టం 1789.10 ఫీట్లు,3.693 టీఎంసీలు
- గండిపేట జలాశయం 8 గేట్లు 3 ఫీట్ల ఎత్తు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసిన జలమండలి, రెవెన్యూ అధికారులు
- జలాశయంకు వస్తున్న వరద ఇన్ ఫ్లో 800 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 2740 క్యూసెక్కులు
- నార్సింగి ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్ పైకి చేరిన వరద నీరు
- ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డును మూసివేసి రాకపోకలు నిలిపేశారు
- దిగువ ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి- గండిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్, ఆగష్టు 29 (ప్రజా జ్యోతి) గండిపేట జలాశయం దిగువ ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలనిగండిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో ఎక్కువ ప్రాంతం నుండి గండిపేట ( ఉస్మాన్ సాగర్) జలాశయానికి భారీ ఎత్తున వరద పరావడంతో జలాశయం నిండుకుండలా మారింది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1790 ఫీట్లు 3.9 టిఎంసిలు కాగా, ప్రస్తుత నీటిమట్టం 1789.10 ఫీట్లు,3.693 టీఎంసీలుగా ఉంది. వరద ఉతుర్తి పెరగడంతో శుక్రవారం జలాశయం ..మిగతా 2లో



## బడుగు బలహీన వర్గాల ఐక్యత కొరకు పోరాడిన వీరుడు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కొరకు కృషి చేయాలి

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### నానాజీపూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

2

## నానో యూరియాతో అధిక దిగుబడి సాధించవచ్చు

### అధికారులు రైతులకు అవగాహన కల్పించండి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ ప్రతినిధి, ఆగస్ట్ 29(ప్రజా జ్యోతి): నానో యూరియా వినియోగంతో అధిక దిగుబడిని పొందవచ్చునని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. నానో యూరియాను నేరుగా మొక్కలు, ఆకులపై పిచికారి చేయవచ్చు అనే విషయాన్ని రైతులకు తెలియజేస్తూ వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇప్పటికీ జిల్లాలో నానో యూరియా జిల్లాలో 5431 అందుబాటులో లీటర్లు అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. ఎకరాకు అర లీటర్ (లీటర్ నీటికి ..మిగతా 2లో



## కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్

# నిరుపేదల పాలిట వరం

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

### కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**చేవెళ్ల ఆగస్టు 29(ప్రజా జ్యోతి):** కళ్యాణ లక్ష్మి సీఎం సహాయనిది నిరుపేదల పాలిట వరమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో చేవెళ్ల మండలానికి చెందిన 11మంది లబ్ధిదారులకు 11,01,276 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అలాగే చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మొయినాబాద్ శంకర్పల్లి ..మిగతా 2లో

## ప్రతి విద్యార్థిని ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దాలి



**మొదటి పేజీ తరువాయి...**

వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కోసమే ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తూ ప్రత్యేక పాఠ్యాంశాలను రూపొందించి విలువలతో కూడిన విద్యను అందిస్తూ జాతి వికాసంలో సరస్వతీ శిశు మందిరాలు తమదైన ముద్రను వేస్తున్నాయని మిగతా అన్ని పాఠశాలలకు భిన్నమైన ప్రణాళికతో విద్యాబోధన సాగిస్తున్నాయని కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏ స్థాయిలో,ఏ సంస్థలో పనిచేస్తున్న జాతి ఐక్యత, జాగృతి ప్రధాన లక్ష్యాలుగా తమ నడవడికను కొనసాగిస్తారని తెలిపారు. ఈ వసతి గృహం గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు నాణ్యమైన వసతి సదుపాయాలను అందిస్తుందని ఇటువంటి సదుపాయాల ద్వారా విద్యార్థులు మరింత శ్రద్ధతో విద్యాభ్యాసం చేయగలుగు తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు, రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, విద్యాపీఠం యొక్క తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగం సుధాకర్ రెడ్డి, విద్యాపీఠం నాదర్గుల్ అధ్యక్షులు రమేష్ గుప్తా, క్షేత్ర సేవ ప్రముఖ విద్వాన్ రెడ్డి, చీఫ్ అడ్వైజర్ సుందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కార్యదర్శి విష్ణువర్ధన్ రాజు, కొండ కళ్యాణ్, జాయింట్ సెక్రెటరీ కృష్ణారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకు లు, జిల్లా నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు సంఘ్ పరివార్ నేతలు పాల్గొన్నారు.

## నానో యూరియాతో అధిక దిగుబడి సాధించవచ్చు



**మొదటి పేజీ తరువాయి...**

నాలుగు మిల్లీలీటర్ల నానో యూరియా) చొప్పున మిశ్రమం చేసి పంటల్లో పిచికారి చేయాలని కలెక్టర్ తెలిపారు. నానో యూరియాను ఉపయోగించడం ద్వారా రైతులు సాంప్రదాయ యూరియా ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. నానో యూరియా మొక్కలకు నత్రజని పోషకాలను నేరుగా అందిస్తుందని, ఆరోగ్యకరమైన పెరుగుదల, అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని ఇది అధిక పంట దిగుబడికి దారితీస్తుందని ఆయన అన్నారు. నానో యూరియాలోని నానో- పరిమాణ కణాలు మొక్కలు పోషకాలను సమర్థవంతంగా గ్రహించేలా చేస్తాయని అలాగే వ్యర్థాలను తగ్గిస్తూ ప్రయోజనాలు పెంచుతాయని ఆయన తెలిపారు. నానో యూరియా వల్ల విలువైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తుందని అదేవిధంగా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తుందని కలెక్టర్ తెలిపారు. గుళికల ఎరువుల వినియోగాన్ని తగ్గించడం ద్వారా రైతులకు ఖర్చు కూడా ఆదా అవుతుందని ఆయన అన్నారు. నానో యూరియా అనేది మొక్కలకు నత్రజని పోషకాలు అందించే ద్రవ పదార్థ ఎరువులని, ఇది ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ అభివృద్ధి చేసిన విప్లవాత్మక ఉత్పత్తి అని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# బడుగు బలహీన వర్గాల ఐక్యత కొరకు పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కొరకు కృషి చేయాలి

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### నానాజీపూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, ఆగష్టు 29 (ప్రజా జ్యోతి):** బడుగు బలహీన వర్గాల ఐక్యత కొరకు పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నానాజీపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని శుక్రవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ అణగారిన వర్గాలు బహుజనుల ఐక్యత కోసం పోరాడినటువంటి మహా నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి బహుజనుల చైతన్యం కోసం ఎంతో త్యాగం చేసినటువంటి మహా నాయకుడు అన్నారు. బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి తనకున్న కొద్దిపాటి సైన్యంతో గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి సామాన్య ప్రజలకు రాజ్యాధికారాన్ని



అందించిన మహానుభావుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ఆయన భారత దేశపు తొలి బహుజన చక్రవర్తిగా పేరుగాంచారన్నారు పాపన్న గౌడ్ చేసిన సేవలు ఎప్పటికీ మరిచి పోనివ్వని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈనాటి యువత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.

ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గూడాల వెంకటేష్ గౌడ్ మాజీ సర్పంచులు రమేష్ యాదవ్, దండు ఇస్తారి, జగన్ గౌడ్, రాంగోపాల్, నాయకులు నీరటి రాజు ముదిరాజ్, రవీందర్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, యాదగిరి రెడ్డి, ప్రవీణ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, నీళ్ల శ్రీధర్ గౌడ్, రాజశేఖర్ గౌడ్, బాలరాజ్ గౌడ్, విఠల్నాథ్ గౌడ్, శంషాబాద్ మండల గౌడ సంఘం, నానాజీపురం గ్రామ గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


### భారీ వర్షాల నేపథ్యంలో నిండుకుండలా మారిన

# గండిపేట జలాశయం

**మొదటి పేజీ తరువాయి...**

డీజీఎం నరహరి, గండిపేట తహసిల్దార్ శ్రీనివాసరెడ్డిలు గండిపేట జలాశయం 8 గేట్లు 8 ఫీట్ల ఎత్తు ఎత్తి నీటిని మూసీ నదిలోకి దిగువకు విడుదల చేశారు.జలాశయంకు వస్తున్న వరద ఇన్ ఫ్లో 800 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 2704 క్యూసెక్కులు మూసీ నదిలోకి వెళుతుంది.

గండిపేట జిల్లా నుండి భారీ ఎత్తున నీటిని విడుదల చేసి మూసీ లోకి వదలడంతో నార్సింగిలోని ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పైకి వరద నీరు చేరడంతో రోడ్డును మూసివేసి





రాకపోగా నిలిపివేశారు. అదేవిధంగా ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ట సైతం మూసివేసి వాహనాలను అనుమతించడం లేదు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ జలాశయం గేట్లు విడుదల చేయడం జరిగింది కాబట్టి మూసి పరివాహక ప్రాంతంలో నార్సింగి మంచిరేవుల తదితర ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ నిరుపేదల పాలిట వరం

**మొదటి పేజీ తరువాయి...**

షాబాద్ మండలాలకు చెందిన లబ్దిదారులకు 66 సీఎం సహాయనిధి 28,89,500 రూపాయల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరమని అన్నారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల తహసిల్దార్ కృష్ణ య్య, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎ స్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, షాబాద్ దర్శన్, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, రాములు, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ ఎంపీ టీసీలు గుండాల రాములు, రవీందర్ రెడ్డి, శంకర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్దన్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మహేందర్ ముదిరాజ్, ముడిమ్యాల పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితిపండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్**



**యాలాల్ ఆగస్టు 29 ప్రజాజ్యోతి** వికారాబాద్ జిల్లా యాలాల మండల పరిధిలోని కోకట్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కాకర విని నదిని శుక్రవారం వికారాబాద్ జిల్లా ఎస్పీ తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ వివిధ శాఖల అధి కారులు వినాయక నిమజ్జన సందర్భంగా పరిశీలించారు అనంతరం వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ తాండూరు ప్రజలు ప్రశాంతంగా వినాయక పండుగను జరుపుకోవాలని కోరారు అదేవిధంగా తాండూరు పట్టణం నుండి సుమారు 250 పైగా కోకట్ కాకరా నదిలో నిమజ్జన కార్యక్రమం జరుపుకుంటున్న సందర్భంగా వివిధ శాఖల అధికారులతో కలిసి పరివేక్షణ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక నిమర్జనానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ప్రశాంతంగా జరుపుకునేందుకు ప్రజలకు కూడా సహకరించాలని కోరారు వినాయక భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేస్తున్నట్లు అనంతరం ఉమా శంకర్ ప్రసాద్ తో మాట్లాడుతూ అవసరమైన ఏర్పాట్లను చేసే విధంగా అన్ని శాఖల అధికారులను ఆదేశించాలని సూచించారు సబ్ కలెక్టర్ ఎస్పీ మండల అధికారులతో మాట్లాడుతూ కాక్రా వేణి నది ప్రస్తుతం ఎన్ని లోతులో నీళ్లు ఉందా అని ప్రశ్నించగా 25 ఫీట్ల లోతులు వాటర్ ఉందని అధికారులు తెలిపారు సదుపాయాలు ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు తాండ్రు పట్టణంలోని సుమారు రెండు రోజుల పైగా ఉన్న విగ్రహాలను నిమజ్జన చేసే కార్యక్రమంలో పోలీస్ బంధవస్తుగా 300 పోలీసుల సిబ్బందిని సీఐలను ఎస్ఐలను అందు బాటులో ఉంచుతున్నట్లు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి వెల్లడించారు

ఈ కార్యక్రమంలో యాలాల తాండూరు డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డి రూరల్ సీఐ సంతోష్ ఎమ్మార్వో వెంకటస్వామి యాలాల్ఎస్సై విట్టల్ తో పాటు విద్యుత్ శాఖ అధికారులు నీటిపారుదల శాఖ అధికారులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు





ఈరోజు ఉదయం ఖైరతాబాద్ శ్రీ వినాయక స్వామికి కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించాము ప్రజలు. ఉద్యోగులు.అధికారులు. సుఖసంతోషాలతో ఉండాలని ఆ గణనాథుని వేడుకున్నాము ఈ కార్యక్రమంలో ఎం బి కృష్ణ యాదవ్ టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు అఖిల భారత యాదవ మహాసభ మహిళా అధ్యక్షురాలు ఎంబి దుర్గా మాధవి యాదవ్ టీఎన్జీవో రాష్ట్ర నాయకులు శంకర్ హెూంగార్డ్ సంక్షేమ సంఘం నాయకుడు రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ధ్యాన్ చంద్ జన్మదిన సందర్భంగా క్రీడా పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 29(ప్రజా జ్యోతి):** ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ క్రీడ దినోత్స వంలో భాగంగా కలెక్టరేట్ లో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రారంభిం చారు. ముందుగా ధ్యాన్ చంద్ చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించి జెండా ఊపి క్రీడలను ఆరంభించారు. కలెక్టరేట్ లోని వివిధ





శాఖల ఉద్యోగులతో కలిసి తాడుతో టగ్గాఫర్ క్రీడల్లో స్వయంగా జిల్లా కలెక్టర్ పాల్గొని ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని నింపారు. తదనంతరం 100 మీటర్ల రన్నింగ్, క్యారమ్స్ చెస్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్ ఆటల పోటీల్లో ఉద్యోగులు చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదన కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డివైఎస్ఓ సత్తార్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిటిడబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి, డి డబ్ల్యూఓ కృష్ణవేణి,



వ్యవసాయ అధికారి రాజారత్నం, ఆకార అధికారి నాగార్జున, ఆడిట్ అధికారి శ్రీనివాస్ బాబు, డి బిసిడబ్ల్యూఓ మాధవ రెడ్డి, హౌసింగ్ ఇంచార్జ్ పీడి మొగ్రం బాబా, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నైమత్ అలీ తో పాటు టీజీవో, టీఎన్జీవో, నాలుగో తరగతి ఉద్యోగ సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కోకట్ గ్రామ ప్రజల కోరికలను నెరవేర్చేందుకు హిందూ ఉత్సవ సమితి కృషి చేస్తుంది



**యాలాల్ ఆగస్టు29 ప్రజా జ్యోతి** హిందూ ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు రాజు గౌడ్ ప్రధాన కార్యదర్శి బొట్టు నర్సింలు వికారాబాద్ జిల్లా యాలాల మండలం కోకట్ గ్రామపంచా యతీ పరిధిలో ఉన్న కాకర విధి నదిని పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక నిమర్జనం కార్యక్రమాన్ని గతం నుండి వస్తున్న సాంప్రదాయం ప్రకారం ఇప్పుడు కూడా నిర్వహించేందుకు హిందూ ఉత్సవ సమితి కృషి చేస్తుందని అన్నారు ఈ సందర్భంగా కోకట్ గ్రామపంచాయతీ ప్రజలు హిందూ ఉత్సవ సమితి సభ్యులను తమకు తాగునీటి సమస్య పరిష్కరణ చేయాలని కోరడం జరిగింది దీంతో రాజు గౌడ్ హిందూ ఉత్సవ తాండూరు ప్రధాన కార్యదర్శి నర్సింలు మాట్లాడుతూ ఈ సమస్యను తాండూర్ ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు అదేవిధంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వినాయక నిమర్జనాన్ని ప్రశాంత వాతావర ణంలో జరుపుకునేందుకు అందరూ సహకరించాలని సూచించి నట్లు తెలిపారు కోకట్ కాకర వేణి నుండి జరుగుతున్న నిమర్జనం కార్యక్రమానికి కోకట్ యువకులు గతం నుండి సహకరిస్తున్నారని తెలిపారు ప్రస్తుతం కూడా జరగబోయే కార్యక్రమానికి కోకట్ గ్రామ యువకులు పూర్తిస్థాయిలో సహకరించాలని రాజు గౌడ్ నరసింహులు కోరారు

## భావితరాలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

**ఘనంగా పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడికి సన్మానించిన బషీరాబాద్ మండల పిఆర్టియు శాఖ**

**బషీరాబాద్ ఆగస్టు 29 ప్రజా జ్యోతి** సమాజంలో విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేదిబావి భవి ష్యత్తుకు మార్గదర్శకులుగా రూపొందించే బాధ్యత వహిస్తున్న ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది అని బషీరాబాద్ మండలం ఎంఈఓ, రాములు పిఆర్టి యు సంఘం అధ్యక్షుడు నరసింహారెడ్డి అన్నారు. బషీరాబాద్ మండలం కొత్లాపూర్ ఎంపీపీఎస్ ఎస్జి టి గా చింతరాజు ఉద్యోగ విరమణ కార్యక్రమంలో మండల ఎంఈఓ, పి ఆర్ టి యు అధ్యక్ష ప్రధాన కార్యదర్శి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఘనంగా శాలువ పూలమాలతో



సన్మానించడం జరిగింది. ఈ సందర్భంలో ఎంఈఓ, పి ఆర్ టి యు అధ్యక్షు, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ విద్యార్థులకు బంగారు భవితకు బాటలు వేసేదే ఉపాధ్యాయ వృత్తి అన్నారు, ఉద్యోగ జీవితంలో చేసిన సేవలను కొనియాడుతూ వారి బావి జీవితం ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని మనస్పూర్తిగా కోరుతూ ఉద్యోగ విరమణ శుభాకాం క్షలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో



మండల విద్యాధికారి డి రాములు, పిఆర్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, నరసింహా రెడ్డి, రవీందర్ ,రవికాంత్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటయ్య లక్ష్మయ్య ఖాదిర్ భాషా, శ్రీనివాస్ కుమార్, వెంకటేశం, భువనేశ్వరి రెడ్డి, అంబ ప్రసాద్, గోవర్ధన్ సుధాకర్ కమల్, దత్తాత్రేయ, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై ప్రమాదకరంగా వున్న గుంత పూడ్చివేత

**ప్రజాజ్యోతి కథనానికి స్పందన**






పరిగి, ఆగష్టు 29 (ప్రజాజ్యోతి) : పరిగి నుండి హైదరాబాద్ వెళ్లే జాతీయ రహదారి 163 రోడ్డు మధ్యలో గుంత పడి ప్రమాదకరంగా మారిందని ప్రజాజ్యోతి దిన పత్రిక శుక్రవారం అధికారుల దృష్టికి తీసికొని వచ్చింది. దీని తో జాతీయ రహదారి పర్యవేక్షణకు సంభదించిన అధికా రులు వేంటనే తమ సిబ్బందిని పంపి రోడ్డు పైనున్న గుంతును తాత్కాలికంగా పూడ్చివేసారు. ప్రస్తుతం వాహన దారులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండ సురక్షితముగా ప్రయాణిస్తున్నారు.

## కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి కర్మన్ గాట్ దేవాలయంలో గణపతి నవరాత్రులలో మూడవ రోజు కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములోని ఉపలయముగా యున్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయములో మూల విరాట్టుకు అభిషేక అనంతరము శ్రీ హరిద్ర గణపతి అలంకరణ చేయడం జరిగినది.ఆలయ అచరకులు, వేద పండితులచే సామూహిక గణపతి హోమము అనంతరము ప్రతిష్టిత పర్యావరణహిత మట్టి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ధర్మకర్తలు దిండు ప్రవీణ్ గౌడ్, తోకటి కిరణ్ కుమార్, కొంద్ర సంతోష్ కుమార్, సిబ్బంది, దాతలు కొప్పునూరు శివకుమార్, మీన దంపతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో చల్లగా ఉండాలి

**ఆలయ మాజీ చైర్మన్ గోనమోని శివశంకర్ ముదిరాజ్**

**గణనాథుడు పూజా కార్యక్రమంలో పాల్గొన్న**

**కందికంటి బాబు దంపతులు**



మహేశ్వరం, ఆగస్టు 29,(ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ గోనమోని శివశంకర్ ముదిరాజ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సి పాలిటీ రావిరాల గ్రామానికి చెందిన శ్రీ క్షేత్రగిరి జన్నెగూడెం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గణనాథుని మూడవ రోజు పూజలో పాల్గొన్న దంపతులు కందికంటి బాబు వారి కుటుం బ సభ్యులు గణనాథుడికి పూజ నిర్వహించారు. లక్ష్మి నరసింహ స్వామి ఆలయ మాజీ చైర్మన్ గోనమోని శివశంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ సాంప్రదాయంగా హిందువులు గొప్పగా జరుపుకునే వినాయక చవితి పండుగ ప్రతి ఒకరు ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ కమిటీ మెంబర్స్ పిట్టల శ్రీశైలం, పాశం నరసింహారావు, ఎరుకల సహదేవ్, లాలయ్య, ప్రసాద్, శ్రీశైలం భక్తులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్**

**ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయం రాజగోపురం, పుష్కర ఘాట్ నిర్మాణ పనులు ప్రారంభం**




శామీర్ పేట్, ఆగస్టు 29,(ప్రజాజ్యోతి) ఆలయాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. శుక్రవారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ఉద్దెమర్రి లో అతి పురాతనమైన శ్రీ అక్కన్న మాదన్న లు నిర్మించిన శ్రీ విష్ణు శివాలయం వద్ద రెండు రాజగోపురాలు, పుష్కర ఘాట్, పుష్కరిని, నిరాలి మండపం వంటి నిర్మాణ పనులకు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ముందుగా ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నర్సింలు యాదవ్ మాట్లాడుతూ..... ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి



తోటకూర వజ్రేష్ యాదవ్ చొరవతో ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయానికి 50 లక్షలు మంజూరు చేయించారని, వాటి నిర్మాణం పనులు ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ బొద్దుల నిర్మల వెంకటగిరి ప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు దోసకాయల వెంకటేష్, జగన్నాథం, లక్ష్మారెడ్డి, యాదగిరి, నాయకులు వేణుగోపాల్ రావు, బసవ రెడ్డి, నల్ల ప్రభాకర్ రెడ్డి, జెర్రిపోతుల నర్సింలు, మల్లేష్, పిసరి నర్సింలు, దుర్గం ప్రవీణ్, దేవాలయ అసిస్టెంట్ ఇంజనీర్, స్థపతి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1నుండి ఎస్ జి ఎఫ్ జోనల్ క్రీడోత్సవాలు

**జోనల్ సెక్రెటరీ గుర్రం సత్తిరెడ్డి**



శామీర్ పేట్, ఆగస్టు 29,(ప్రజాజ్యోతి) శామీర్ పేట్ జోనల్ స్థాయి క్రీడా పోటీలను వచ్చే నెల సెప్టెంబర్ 1 నుంచి 3 వ తేది వరకు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు జోనల్ క్రీడల కార్యదర్శి గుర్రం సత్తి రెడ్డి తెలిపారు. శుక్రవారం శామీర్ పేట్ లో ఆయన మీడియాకు వెల్లడించారు. ఈ జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో టోర్నమెంట్ కమ్ సెలక్షన్ లు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి తెలిపారు. ఈ జోనల్ స్థాయి క్రీడా పోటీలను జగ్గంగూడలోని జీనియస్ గ్రామర్ హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో శామీర్ పేట్, మూడుచింతలపల్లి మండలాలకు చెందిన అర్హత గల క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అండర్-14 ఇయర్స్, అండర్-17 ఇయర్స్ చెందిన క్రీడాకారులు వాలీబాల్, ఖో- ఖో, కబడ్డి పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని ఆయన వెల్లడించారు. అండర్ 14 ఇయర్స్ విభాగంలో పాల్గొనే క్రీడాకారులు 01.01.2012 తర్వాత జన్మించిన వారై ఉండాలి అలాగే అండర్-17 ఇయర్స్ విభాగంలో 01.01.2009 తర్వాత జన్మించిన వారై ఉండాలని తెలిపారు. శామీర్ పేట్, మూడు చింతలపల్లి కి చెందిన పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు ఈ నెల 30 మధ్యాహ్నం 12 గంటల లోపు టీం ఎంట్రీస్, ఎలిజిబులిటీ ఫాన్స్ ను తూముకుంటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో అందజేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## పోలీస్ గృహ నిర్మాణ సంస్థలో వివక్షపై విచారణ

**చేపట్టిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సే నాయక్**



హైదరాబాద్, ఆగస్ట్ 29 (ప్రజా జ్యోతి) : తెలంగాణ పోలీస్ గృహ నిర్మాణ సంస్థలో జరుగుతున్న వివక్షపై విచారణ చేపట్టిన జాతీయ ఎస్టీ కమిషన్(న్యూఢిల్లీ) సభ్యులు జాటోత్ హుస్సే నాయక్ కు లంబాడీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యకులు డా.రాజ్ కుమార్ జాదవ్, ఐక్యవేదిక రాష్ట్ర చీఫ్ కో-ఆర్డినేటర్ రమేష్ నాయక్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ గృహణ సంస్థ ఎస్టీ ఉద్యోగుల ఫౌండర్ ప్రెసిడెంట్ అజ్మీర రాందాస్, ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోరిక ఈశ్వర్ సింగ్, ప్రవీణ్ నాయక్, ప్రతాప్ సింగ్, ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ, బంజారా సంఘాలు, కుల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తూ పూల బొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విచారణకు తెలంగాణ పోలీస్ గృహ నిర్మాణ సంస్థ ఎండితో పాటు అన్యాయానికి గురైన పోలీస్ గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగులు హాజరైనట్లు తెలిపారు. ఈఈ నుంచి సూపరెంటెంట్ ఇంజనీర్ ప్రమోషన్ ఇస్తామని, ఒక ఈఈ రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇంకా పెండింగ్ లో ఉన్న ఐదు సమస్యలు పరిష్కరించకపోతే కేంద్ర గిరిజన శాఖ మంత్రి, కేంద్ర సోషల్ జస్టిస్ మినిస్టర్, గవర్నర్, డిప్యూటీ సీఎం, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా గ్రీవెన్స్ సెల్, ప్రధానమంత్రి గ్రీవెన్స్ సెల్, జాతీయ మానవ హక్కుల సంఘం, రాష్ట్ర మానవులకు సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికై ప్రతి నెల 10న కంటోన్మెంట్ వాణి



సికింద్రాబాద్ ఆగస్టు 29 (ప్రజా జ్యోతి) కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వార్డుల వారీగా ఒకే చోట పరిష్కరించడానికి ప్రతినెల10న కంటోన్మెంట్ వాణి ప్రారంభిస్తున్నట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు అధికారులు కూడా పాల్గొనాలని శుక్రవారం సీఈఓ మధుకర్ నాయక్ ను కలిసి కోరగా సానుకూలంగా స్పందించిన ఆయన ప్రజల సమస్యల పరిష్కారానికి కంటోన్మెంట్ వాణి లాంటి మంచి కార్యక్రమం మొదలు పెడుతున్నారని,తనతో పాటు బోర్డు అధికారులందరు పాల్గొంటారని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజావాణి కార్యక్రమం చేపట్టి ప్రజల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తుందని,అదేబాటలో కంటోన్మెంట్ నియోజకవర్గంలోను ప్రజలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యల పరిష్కారం కోసం కంటోన్మెంట్ వాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అధికారుల చుట్టు,కార్యాలయాల చుట్టు తిరగకుండా వారి వద్దకే రాష్ట్ర ప్రభుత్వ, కంటోన్మెంట్ బోర్డులోని అన్ని విభాగాల అధికారులను తీసుకుని వెళ్లి వార్డుల వారీగా ఒకే చోట వారి సమస్యలను తక్షణమే పరిష్కారించడానికి కృషి చేయాలనే ఉద్దేశ్యం తోనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు కూడా సహకరిస్తామని తెలుపడం మరింత సంతోషాన్నిచ్చిందని,మొదటగా సెప్టెంబర్ 10న1వ వార్డులో ప్రారంభిస్తున్నామని,నియోజకవర్గ ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకుని వారి సమస్యలను అధికారుల దృష్టికి,తీసుకువస్తే పరిష్కారంచేందుకు తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,జూబ్లీ బస్ స్టేషన్ లో పార్కింగ్,టాయిలెట్స్ సౌకర్యానికి సహకరించాలని ,అదేవిధంగా సాయిబాబా హాట్స్ లో టాయిలెట్స్, చిన్న కమెళాలో రోడ్లు,బోర్ వెల్ల ఏర్పాటు, బస్తీలలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయడానికి స్థలాల కేటాయింపు చేయాలని కోరగా సీఈఓ సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

సమావేశంలో బోర్డు నామినేటెడ్ సభ్యులు భానుక నర్మద తదితరులు పాల్గొన్నారు.

# ఐఐహెచ్ హెల్త్‌కేర్ 'కేర్ ఫర్ గుడ్' బ్రాండ్ ఆవిష్కరణ

హైదరాబాద్, ఆగస్ట్ 29 (ప్రజా జ్యోతి) : భవిష్యత్‌లో ఆరోగ్య సంరక్షణ రంగాన్ని ముందుకు నడిపించాలనే లక్ష్యంతో ప్రముఖ ఇంటిగ్రేటెడ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్లలో ఒకటైన ఐ.హెచ్.హెచ్ హెల్త్‌కేర్ తమ కొత్త బ్రాండ్ ఐడెంటిటీని ఆవిష్కరించినట్లు హెల్త్‌కేర్ ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కొత్త మార్పుల ద్వారా రోగుల అవసరాలకు అనుగుణంగా మెరుగైన, సమగ్రమైన సేవలను అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఐ.హెచ్.హెచ్ హెల్త్‌కేర్ అనేది ప్రపంచ వ్యాప్తంగా 70 వేల మంది ఉద్యోగులు, ఆసిబాడెమ్, గ్లీనీగల్స్, ఫోర్టిస్, ఐలాండ్, మౌంట్ ఎలిజబెత్, పాంటై, పార్క్‌వే, ప్రిన్స్ కోర్ట్ వంటి నమ్మకమైన బ్రాండ్‌లను ఒకే గొడుగు కిందకు తీసుకు వస్తుందన్నారు. దీని ద్వారా సంస్థ కేవలం ఆరోగ్య సేవలు అందించడమే కాకుండా, ప్రజల జీవితాలను మెరుగు పరచడంపై దృష్టి సారిస్తుంద న్నారు. ఐ.హెచ్.హెచ్ హెల్త్‌కేర్ కౌలాలంపూర్‌లో తొలిసారిగా 'ఫ్యూచర్ హెల్త్ నౌ' అనే నాయకత్వ సమావేశాన్ని నిర్వహించి న్నారు. మలేషియా ఆరోగ్య మంత్రి యంగ్ బెర్హోర్మత్ దాతుక్ సెరి డాక్టర్ హాజీ జుల్కేఫ్లీ అహ్మద్ తోపాటు ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వం, వ్యాపార రంగాలకు చెందిన 300 మందికి పైగా ప్రముఖులు పాల్గొన్నట్లు తెలిపారు.

## నిర్దవెల్లి హైస్కూల్లో టాయిలెట్ రూమ్లకు ఆర్థిక సహాయం

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**సంతోషం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు**



కేశంపేట ఆగస్టు 29 (ప్రజా జ్యోతి) కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మూత్ర శాలలు లేవని పాఠశాల విద్యార్థులు నవీన్ రెడ్డికి విన్నవించారు స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన సొంత నిధులతో నిర్దవెల్లి హైస్కూల్లో బాత్రూంలు కట్టిస్తానని హామీ ఇచ్చి ఆర్థిక సహాయం అందజేశారు శుక్రవారం గ్రామస్తులు భూమి పూజ నిర్వహించారు అడిగిన వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి విద్యార్థులు మండల నాయకులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామస్తులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ వైస్ ఎంపీపీ సురేందర్ మాజీ సర్పంచ్ బడుక వెంకటయ్య జంగయ్య పాపిరెడ్డి గూడెం మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్ యారం చంద్రశేఖర్ రెడ్డి భూపాల్ రెడ్డి బాలరాజ్ గౌడ్ మాజీ ఎంపీటీసీ యాదయ్య మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పల్లాటి కృష్ణయ్య నాగరాజు యాదయ్య గౌడ్ విద్యా కమిటీ చైర్మన్ అనిత నిర్దవెల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉమాపతి వార్డ్ మెంబర్లు తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు చెత్తను చెత్త బండ్లలో మాత్రమే వేయాలి





**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**19వ డివిజన్ మైఖేల్ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**

రాజేంద్రనగర్, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి) ప్రతి ఒక్కరూ ఇండ్లలోని చెత్త చెత్త బండ్లలో మాత్రమే వేయాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 19వ డివిజన్ మైఖేల్ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అవసరమైన సలహాలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా క్రీడా దినోత్సవం

**మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన కొండ విజయ్ కుమార్**



శేరిలింగంపల్లి,ఆగస్టు 29 (ప్రజాజ్యోతి): జాతీయ క్రీడ దినోత్సవం పురస్కరించుకొని హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిజెఆర్ స్టేడియంలో క్రీడాకారులతో కలిసి క్రీడదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రతి ఒక్కరు క్రీడల వైపు ఆసక్తి కనబరచాలని , తద్వారా జీవితంలో అన్ని రంగాలలో రాణించవచ్చని తెలంగాణ హాకీ రాష్ట్ర ఆధ్యక్షుడు ,హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పలు క్రీడల కోచ్ లను ప్రత్యేకంగా హెూప్ ఫౌండేషన్ ద్వారా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోచ్ లు దగ్గస్, రవీందర్,వెంకటేశ్,నవీన్,మహేశ్,సురేశ్,శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

**మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ చిన్నపు రెడ్డి**

**మోడల్ స్కూల్లో ఘనంగా నేషనల్ స్పోర్ట్స్ డే**





**చేవెళ్ల ఆగస్టు 28(ప్రజా జ్యోతి):** ప్రతి క్రీడాకారుడు హాకీ మాంత్రికుడైన ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లో రాణించాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చిన్నపు రెడ్డి అన్నారు. చేవెళ్ల మోడల్ స్కూల్లో నేషనల్ స్పోర్ట్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన్చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చిన్నపు రెడ్డి మాట్లాడుతూ... భారతదేశానికి ఒలంపిక్స్ లో తొలి బంగారం పథకం తీసుకొచ్చిన ఘనత ఆయనకి దక్కుతుందన్నారు. ఒలంపిక్స్ లో హాకీ క్రీడలో వరుసగా మూడు పథకాలు రావడంలో ముఖ్య భూమిక పోషించారు అన్నారు. అందుకే ఆయన జయంతిని దేశం మొత్తం క్రీడా దినోత్సవం గా నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ఆంజనేయులు మాట్లాడుతూ... విద్యార్థులు ప్రతిరోజు కనీసం ఒక గంట బహిరంగ ఆటలు శారీరక దృఢత్వ కార్యక్రమాలకు కేటాయించాలని సూచించారు. అనంతరం మోడల్ స్కూల్లో ఇండోర్ గేమ్స్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డా.రామ్ నరసింహ గౌడ్ కు సన్మానం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** ప్రపంచం లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీగా పేరుగాంచిన “ఉస్మానియా యూనివర్సిటీ” నుండి న్యాయ విభాగంలో “భారత దేశంలో చిన్న పిల్లలపై నేరాలు-నివారణ” అంశం పైన పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా ను అందుకున్న సందర్భంగా హయత్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అడ్వకేట్ వీర మళ్ళ రామ్ నరసింహ గౌడ్ ను ఘనంగా సన్మానం చేశారు, న్యాయ,రాజకీయ,సామాజిక, ఆర్థిక రంగాలలో ఉన్నతమైన స్థానంలో ఉండలని,భవిష్యత్ తరాలకు మార్గ దర్శనము కావాలని వారు అభిలాషించారు

ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్, హయత్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మోడెం ప్రభాకర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి నరేష్, డైరెక్టర్ ఇంద్ర వర్ధన్ గౌడ్,న్యాయవాదులు బోడిగే అంజయ్య గౌడ్,సుధా, శృతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఒలంపిక్స్ ఆలోచనలు తర్వాత చేయొచ్చు

**ముందు అన్నదాతలకు సరిపడా యూరియా అందించండి,**

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,**







**ధారూర్ ఆగస్ట్ 29(ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం దగ్గర ఉదయం 06:00 గంటల నుండి బారులు తీరిన రైతులను పరామర్శించిన వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద ్,లైన్లో వేచి ఉన్న రైతులు ముఖ్యంగా మహిళలతో మాట్లాడి యూరియా కోసం వారు పడుతున్న అవస్థలు కనుక్కున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో వికారాబాద్ జిల్లా లోని అన్ని మండలాల్లో ఇదే పరిస్థితి ఉంది.మహిళలు మరియు వృద్ధులు తిండి తిప్పలు లేక లైన్లో వేచి ఉండి స్పృహ తప్పి పడిపోయే పరిస్థితి ఈ కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చింది.ఆనాటి రోజులు తెస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి మాటలకు సంబర పడ్డ ప్రజలు ఇలాంటి దౌర్భాగ్య రోజులు తీసుకొస్తాడని ఊహించలేరని ఎన్నికల్లో గెలిచాక ప్రజలను గాలికి వదిలేసిన ముఖ్యమంత్రి, స్పీకర్,యూరియా కోసం రైతులు ఎన్ని విన్నపాలు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎన్ని ధర్నాలు మరియు రాస్తారోకలు నిర్వహించిన. . సీఎం కనీసం రైతుల పక్షాన ఆలోచించే ప్రయ త్నం కూడా చేయడంలేదని గెలిచాక వృద్ధులకు 4000 పెన్షన్ ఇస్తామని గొప్పలు చెప్పిన సీఎం కెసిఆర్ ఇచ్చిన పెన్షన్ ని కూడా ఎగ్గొట్టారని అయ్యా సీఎం ఎప్పటికప్పుడు ఇంటెలిజెన్స్ రిపోర్ట్ మీకు అందడం లేదా...? అందులో ప్రజలు ముఖ్యంగా రైతులు పడుతున్న కష్టాల గురించి లేదా...?లేదంటే కావాలనే రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారా...? అని అన్నారు. ఇప్పుడున్న దుర్మార్గ పరిస్థితులను చూడలేక గత 10 సంవత్సరాల కెసిఆర్ గారి పాలనను తలుచుకొని, మార్పు కోసం మీకు ఓటు వేసిన పాపానికి ప్రజలు బాధపడు తున్నారు.అతి భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించిన అధికారులను అప్రమత్తం చేయలేని మీరు ముగ్గురు వ్యక్తుల ప్రాణాలు బలితీసుకున్నారు.50 కిలోమీటర్ల పరిధిలో తిరగడానికి సీఎం మరియు మంత్రులు పోటీపడి మరీ హెలికాప్టర్లను వాడుతున్నారు. అదే ప్రజలు వరదల్లో చిక్కుకుని కష్టాల్లో ఉన్నప్పుడు హెలికాప్టర్ సేవలను అందించలేరా..?అయ్యా సీఎం ప్రజలు ప్రతిదీ గమనిస్తున్నారు.ప్రజలకు భయపడి స్థానిక సంస్థల ఎన్నికలకు దూరంగా ఉన్న మీరు,కోర్టు మొట్టికాయ వేస్తె తప్పనిసరి పరిస్థితుల్లో ఎన్నికలకు వెళ్తున్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్ట డానికి సిద్ధంగా ఉన్నారు.సినీ నిర్మాతలతో చర్చలు సరె.. మరి రైతుల కష్టాల గురించి రైతులతో చర్చలు ఎందుకు జరపలేకపోతున్నారు.? రైతులన్నా వారి కష్టాలన్న మీకు, మీ ప్రభుత్వానికి అంత చిన్న చూపా..?ఒలంపిక్స్ నిర్వహించాలన్న ఆలోచనలను తర్వాత చేయొచ్చు, ముందు కష్టాల్లో ఉన్న అన్నదాతలను ఆదుకోండి.ఎవరు అడగని మూసి సుందరీకరణకు లక్షల కోట్లు కేటాయించిన మీరు అన్నదాతల అత్యవసరాలకు డబ్బు కేటాయి ంచలేకపోతున్నారా రైతులను గోస పెట్టిన ఎవరూ బాగుపడలేరు.ఇప్పటికైనా రైతుల సమస్యల పైన దృష్టి సారించండి.అయ్యా స్పీకర్ మీకు ఓట్లు వేసి గెలిపించిన వికారాబాద్ ప్రజల గురించి, ముఖ్యంగా రైతుల కష్టాల గురించి ఆలోచించండి, వికారాబాద్ లో యూరియా కోసం తిప్పలు పడుతున్న రైతులను కలవండి.మీకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మీరు హైదరాబాద్ లో ఉండడం సమంజసం కాదు.మీరు ప్రజల కష్టాలను పట్టించుకోకాపోతే.. మిమ్మల్ని గెలిపించిన ప్రజలే తిరిగి మిమ్మల్ని ఇంటికి పంపిస్తారని అన్నారు. రోడ్డుపై ధర్నా నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యేను సీఐ, రఘు రాములు,ఎస్ఐ రాఘవేందర్, బలవంతంగా మాజీ ఎమ్మెల్యేను తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అంజయ్య, మాజీ వైస్ ఎంపీపీ విజయ్ నాయక్,మాజీ కో ఆప్షన్ నెంబర్ హఫీజ్, తెలంగాణ ఉద్యమకారులు బాలరాజు నాయక్, టౌన్ అధ్యక్షులు యాత్ర గౌడ్,మాజీ సర్పంచ్ చంద్రమౌళి,సీనియర్ నాయకులు లక్ష్మయ్య, భీమ్ సేన్ రహిమతుల్లా ఖాన్, వెంకట్రాం ొడ్డి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దేవేందర్ నాయక్, మండల యువజన సంఘం అధ్యక్షులు జైపాల్ రెడ్డి, మండల బిసి సెల్ ఉపాధ్యక్షులు వడ్డే ఎల్లప్ప,

మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్సింలు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

# ఘనంగా మేజర్ ధ్యాన్ చంద్ ఎక్స్ లెన్సీ అవార్డు-25లు ప్రధానం

**హైదరాబాద్, ఆగస్ట్ 29 (ప్రజా జ్యోతి) :**

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా భారత హాకీ క్రీడాకారుడు మేజర్ ద్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో తెలంగాణ ఉన్నత విద్య మండలి వైస్ చైర్మన్ ప్రొ.ఇటికల పురుషోత్తం ముఖ్య అతిథిగా విచ్చేసి మేజర్ ధ్యాన్ చంద్ ఎక్స్ లెన్సీ అవార్డు-25 లను జాతీయ పర్యావరణ పరిరక్షణ మండలి సలహా దారులు లయన్ డా.కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, సంస్థ కార్యదర్శి ఇట్టా ఉదయశ్రీ లతో కలసి ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొ.బిఓసిఐయు టిఓయు కార్యదర్శి ప్రొ.కె.దీపాల, ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, ఓయూ ఫిజికల్ డైరెక్టర్ ప్రొ.ఎం. శ్రీదేవి, అసోసియేట్ ప్రొ.అంతర్జాతీయ చెస్ ఆర్బిటర్ మేజర్ కే.ఏ.శివప్రసాద్, బేగంపేట్ లోని సెయింట్ ఫ్రాన్సిస్ డిగ్రీ, పీజీ మహిళా కళాశాల అసోసియేట్ ప్రొ.ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా.సయ్యద్ ఫరూక్ కమల్, సైనిక్ పురిలోని భవాన్స్ వివేకానంద డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా.జి.కొండల్ రెడ్డి, న్యూ మల్లేపల్లిలోని అన్వర్ లూమ్ డిగ్రీ పీజీ కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ అధినేత డైరెక్టర్ మేజర్ డా.సయ్యద్ సిద్ధిక్ హసన్ లను సన్మానించి ప్రధానం




చేశారు. విద్యార్థులు క్రీడారంగంలో ఎదిగి పథకాలు సాధించి, కేంద్ర,

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా చేరాలని అమెరికా పర్యటనలో ఉన్న టీసీసీ అధ్యక్షు లు డా.రాజనారాయణ ముదిరాజ్ పిలుపునిచ్చారు. కో-ఆర్డినేటర్లు డా.జి.వేణుగోపాల్, బి.సూర్య, మహమ్మద్ అక్తర్, షరీఫ్, చింతపర్తి స్వాతి పాల్గొని ప్రసంగించారు.

# కేంద్రం వివక్ష వల్లే ప్రస్తుతం యూరియా కొరత

## బిజెపితో కలిసి బిఆర్ఎస్ కుట్ర

## జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి



**మహేశ్వరం, ఆగస్టు 29,(ప్రజా జ్యోతి)** కేంద్రం వివక్ష వల్లే ప్రస్తుతం యూరియా కొరత ఏర్పడిందనిజిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు.శుక్రవారం ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండు రంగా రెడ్డి,కాంగ్రెస్ నాయకులు అందుగుల సత్యనారాయణ,ఉండెల బాబురావు,సభావట్ గణేష్ నాయక్,ఏకుల మహేందర్ కురుమ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అసమర్థతో యూరుయా దిగుమతి కాలేదు . రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఘోరంగా వైప్యలం చేందిదని, దీనిని అవకాశంగా తీసుకుని బిఅర్ఎస్ నాయకులు కేంద్ర అసమర్థతను ప్రశ్నించకుండా రైతులను రెచ్చ గొట్టేలా బిజేపితో కుమ్మకై అవగాహన లేకుండా కాంగ్రెస్ ను నిందించడం ప్రజలను రెచ్చగొట్టడం బిఅర్ఎస్ నాయకులకే చెల్లిందని వారు అన్నారు. రైతులకు ఇప్పటివరకు 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ప్రజా ప్రభుత్వం ద్వారా పంపిణీ జరిగింది. ఆగస్టు వరకు కేంద్రం రాష్ట్రానికి 3.94 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా కేటాయించారు. అందులో కేవలం 2.10 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేయడం జరిగింది. రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ ) లో 78 రోజులు ఉత్పత్తి నిలిచిపోవడంతో యూరియా రాలేదు. రాష్ట్రానికి 1.69 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయింపులో 1.07 లక్షలే సరఫరా చేశారు. మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఏర్పడింది. కేంద్ర వైఫల్యాన్ని రాష్ట్రంపై నెట్టాలని చూస్తున్నారు. దేశవ్యాప్తంగా చాల రాష్ట్రాలలో యూరియా కొరత ఉంది.కానీ, తెలంగాణలో మాత్రమే యూరియా కొరత ఉన్నట్లు బీజేపీ నేతలు కలసి బిఅర్ఎస్ నాయకులు అబద్ధాలు చెబుతున్నారు.'

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి నెల నుంచి ప్రతి నెలా కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాతో ఈ విషయంపై చర్చించారని, రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలు కూడా ఈ సమస్యను లేవనెత్తుతూనే ఉన్నారు. పార్లమెంట్ లో కూడా అందులన కూడా చేసారన్న విషయం తెలంగాణాతో పాటు దేశ ప్రజలకు తెలిసునని రైతులకు రెచ్చగొట్టి రాజకీయంగా వునికుని కాపాడుకుందామనే చిల్లర ప్రయత్నాలు మానుకోవాలని

బిఅర్ఎస్ నాయకులకు సూచించారు. గతంలో రైతులకు ఉచిత ఎరుపులు ఇస్తామన్న హామి ఏమైంది. గతంలో రైతులు సబితా ఇంద్రారెడ్డిని అడ్డుకుని గేరావు చేసిన సంఘటనలను, ఖమ్మం రైతులకు బేడీలు వేసి స్టేషనలో పెట్టి, రోజుల కొద్ది పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాయించిన రోజులు సబితా ఇంద్రారెడ్డి మరిచినట్టున్నారు. అని పాండురంగా రెడ్డి అన్నారు.

# ఎన్ఐఈపిఐడి లో ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవ వేడుకలు



**సికింద్రాబాద్ ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** బోయినపల్లి మనోవికాస్ నగర్ లోని ఎన్ఐఈపిఐడి సంస్థలో హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి పురస్కరించుకొని జాతీయ క్రీడాదినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ఉస్మానియా మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కీర్తన యాదవ్ ముఖ్యఅతిధిగా హజరై ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం క్రీడా మైదానంలో బ్యాడ్మింటన్,తగ్ అఫ్ వార్,బాస్కెట్ బాల్ క్రీడలను ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతు దేశలోని ప్రతీ క్రీడాకారుడికీ ధ్యాన్‌చంద్ స్ఫూర్తి అని,ఆయన క్రీడా ప్రతిభా పాటవాలను కొనియాడారు. ఆయన లాంటి క్రీడాకారుడిని ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకొని దేశానికి పతకాలు సాధించే క్రీడాకారులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భారత్ భారతి ప్రతినిధి మీనాక్షి పద్మనాభం, విద్యార్థులు, ఉపాధాయులు,సిబ్బంది పాల్గొన్నారు

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అడ్మినిస్ట్రేషన్ అధికారి మహమ్మద్ శఫీయుద్దీన్

## మొయినాబాద్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**చేవెళ్ల ఆగస్టు 29(ప్రజా జ్యోతి):**వైద్య ఆరోగ్య సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అడ్మినిస్ట్రేషన్ అధికారి మహమ్మద్ శఫీ యుద్దీన్ హెచ్చరించారు. శుక్రవారం మొయినాబాద్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... వర్షాల నేపథ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కేతిరెడ్డిపల్లి సబ్ సెంటర్ సెకండ్ ఏఎన్ఎం గంగమ్మ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తరచు ఆబ్సెంట్ అవుతుండడంతో ఆయన విచారించారు. ఏఎన్ఎం విధులకు ఆబ్సెంట్ కు గల కారణాలు తెలుసుకున్నారు. ఆరోగ్య సమస్య ఉందని అందుకే ఆబ్సెంట్ కావడం జరిగిందని సెకండ్ ఏఎన్ఎం ఏఈఓ తెలిపారు. ఏఎన్ఎం సంబంధించిన నివేదికను జిల్లా వైద్య అధికారికి అందజేస్తా అన్నారు. వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రభులే అవకాశం ఉందని ఏఎన్ఎంలు ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో కొనసాగుతున్న జ్వరం సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వసతులు, రోగుల నమోదు, సిబ్బంది హాజరు పనితీరును పరిశీలించారు. పిహెచ్సి తనిఖీలు ఆయనతోపాటు డిఎంహెచ్ఓ సూపర్డెంట్ ఈశ్వర్ మల్లికార్జున్ డాక్టర్ అన్నపూర్ణ ఉన్నారు.

# మహేశ్వరం ఎమ్మార్వోని మర్యాద పూర్వకంగా కలిసిన రవిరాల జెన్నాయిగూడ ఫ్యాబ్ సిటీ భూనిర్వాసితులు

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు రంగారెడ్డి



**మహేశ్వరం, ఆగస్టు 29,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం మండల రవిరాల జెన్నాయిగూడ గ్రామం రంగారెడ్డి జిల్లా ఫ్యాబ్ సిటీ భూనిర్వాసితులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మహేశ్వరం మండలం, నూతన ఎమ్మార్వో ని రవిరాల జెన్నాయిగూడ ఫ్యాబ్ సిటీ భూనిర్వాసితులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు రంగారెడ్డి కలవడం జరిగింది. ఫ్యాబ్ సిటీ లో రైతులు వ్యవసాయం చేసిన పచ్చటి పంట భూములను 2004 సంవత్సరంలో టీజిఐఐసీ వారు బలవంతంగా తీసుకోవడం జరిగింది అందుకు రైతులకు నస్థాపరిహారంగా 2022 జూన్ లో టీజిఐఐసీ జోనల్ మేనేజర్ కందుకూరు ఆర్డిఓ, ఎమ్మార్వో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 150 గజములు ప్లాట్స్ 461, 250 గజములు హెచ్ఎండిఏ లేఔట్ ప్రకారం 64 ప్లాట్స్ రైతులకు టోకెన్స్ ప్రకారం ఇవ్వడం జరిగింది. ప్లాట్స్ రైతులకు సర్టిఫికెట్స్, లేఔట్ ప్రకారం స్థలం రైతులకు ఇవ్వగలరు అని మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండురంగారెడ్డి, రానమోనీ మహేందర్ , గోదాసు నర్సింహా, పాలకుల నగేష్, ప్రశాంత్ గారిని కోరడం జరిగింది.

# ఆజాద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపయ్య పూజలు



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎల్బీనగర్ లోని అజాద్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపంలో మొదటి రోజు పూజ కార్యక్రమాలను అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు.మొదటిరోజు పూజ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.గత 27 సంవత్సరాలుగా ఆజాద్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యం లో గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నామన్నారు.

# పేకాట స్థావరంపై ఎస్ఓటి పోలీసుల దాడి..!

**పోలీసుల అదుపులో ఏడుగురు పేకాట రాయుళ్లు, పరారీలో ఒక్కరు**



**నందిగామ, ఆగస్ట్ 29(ప్రజాజ్యోతి):** పేకాట స్థావరంపై ఎస్ఓటి పోలీసులు దాడి నిర్వహించిన సంఘటన కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుని స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తూరు మండల పరిధిలోని ఇన్ముల్ నర్వ గ్రామ శివారులో వివిఆర్ వెంచర్లో కొడిచెర్ల తండాలో ఇన్ముల్ నర్వ గ్రామానికి చెందిన రాఘవరెడ్డి, పంతులు నరసింహ, ఖలీల్, మోహన్, ఆంజనేయులు, జరుపల రమేష్ నాయక్, దాసు నాయక్, అఖిల్ వివిఆర్ వెంచర్ల గ్రూపుగా ఏర్పడి పేకాట ఆడుతుండగా విశ్వసనీయ సమాచార మేరకు స్థానిక పోలీసులు దాడులు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ దాడిలో ఏడుగురు పోలీస్ అదుపులో ఉండగా అఖిల్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. పేకాటరాయుళ్ల నుండి రూపాయలు 32,600 నగదు మూడు బైకులు రెండు స్కూటీలు స్వాధీనం చేసుకొని పేకాటరాళ్లపై కేసు నమోదు చేసినట్టు సమాచారము. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

# మొయినాబాద్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలను వెంటనే ఏర్పాటు చేయాలి

**ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్.**



**మొయినాబాద్ :ఆగస్టు 29 (ప్రజా జ్యోతి )** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో వివిధ కళాశాల పాఠశాలలో సభ్యత్వం కార్యక్రమం నిర్వహించారు , మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. మండల కేంద్రంలో అనేక ప్రైవేట్ జూనియర్ కళాశాలలు నిర్వహిస్తున్నారని, రాజకీయ ఒత్తిడులకు తలొగ్గి ప్రభుత్వ పెద్దలు మండలంలో జూనియర్ కళాశాలను రాకుండా అడ్డుకుంటున్నారని. ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ విమర్శించారు. హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉన్న మొయినాబాద్ మండల కేంద్రంలో ఇప్పటికీ చాలా గ్రామాలు పేదరికంతో అల్లాడుతున్నారని, విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు ఇప్పటి వరకు మండల పరిధిలో కనీసం ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపపోవడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా అభివృద్ధి పేరుతో ఊదరగొడుతున్న ఎమ్మెల్యే, వత్తాసు పలుకుతున్న స్థానిక నేతలుగానీ దీనిని చిన్న విషయంగా కొట్టిపారేసే ప్రయత్నం చేయొద్దని, మొయినాబాద్ మండల పేద విద్యార్థుల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని, రాజకీయాల కతీతంగా మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసి తమ చిత్తశుద్ధిని చాటుకుంటే మంచిదని అన్నారు. లేనిపక్షంలో మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండలం అధ్యక్ష కార్యదర్శులు రేష్వంత్, చరణ్ గౌడ్, విష్ణువర్ధన్, సాయిరాం, శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,



# గణపతి మండపాల వద్ద కుంకుమార్చన పూజలు





**ఘట్ కేసర్, ఆగస్ట్ 29 (ప్రజా జ్యోతి )** ఘట్ కేసర్ మండలం లో ని వివిధ కాలనీ లలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజున భక్తులు ఏకుంకుమర్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు, వేద పండితులు వేద మంత్రా లు చదివారు, పర్వతా పూర్, గాంధీనగర్ లో శ్రీ వినాయక యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు,కార్యక్రమం లో మాజీ ఎం పి పి బోడిగే రాంచాస్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, వెంకట్ గౌడ్, వల్లపు చంద్ర, అఖిల్ రాజ్ గౌడ్, ఉదయ్ రాజ్ గౌడ్, కొండా కళ్యాణ్ రెడ్డి, నితిన్ గౌడ్, అర్జున్ సిద్ధార్థ, భరత్ రెడ్డి, వెంకట రమణ హిల్స్ లో కుంకుమర్చన ప్రత్యేక పూజలు నిర్వాహించా రు,అనంతరం శాలువా తో సన్మానం చేశారు. సాయి ప్రియ నగర్ రోడ్ నంబర్ 1లో కుంకుమర్చన ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు,

# ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ వార్డులో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం**

**పాల్గొని పూల కుండీలు, టైర్లను శుభ్రం చేసిన మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర**



**రాజేంద్రనగర్, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు.ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22వ వార్డులో ఉన్న ఓ ఇంటి వద్ద నిల్వ ఉన్న పాత టైర్లు, పూల కుండీలలో ఉన్న నీటిని పారబోశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో ఇండ్లలోని పాత టైర్లు, పూల కుండిలలో సామాన్లను నీరు నిలువ ఉంటే దోమలు చేరి దోమల వల్ల కలిగే మలేరియా, డెంగ్యూ అంటే సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందని అన్నారు. వ్యాధులను నివారించేందుకు ఇండ్లలో పాత సామాన్లు నీరు నిలువ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం వారానికి ఒకసారి ప్రతి శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని అవగాహన కల్పించడం జరిగిందన్నారు.



ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్కుమార్ ఆర్ఓ శివకుమార్, సూపర్వైజర్లు, వార్డ్ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్**



**మహేశ్వరం, ఆగస్టు 29,(ప్రజా జ్యోతి)** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో ఆగస్టు 29న ప్రఖ్యాత క్రీడాకారుడైన ధ్యాన్ చంద్ జయంతి వేడుకలను క్రీడా దినోత్సవం ను ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేష్ ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ క్రీడల యొక్క ప్రాధాన్యతను తెలుసుకొని క్రీడలు విద్యార్థుల మానసిక శారీరక వికాసానికి ఉపయోగపడతాయని ఇంకా విద్యార్థులను గెలుపు ఓటమి మధ్య తారతమ్యాన్ని అర్థం చేసుకుంటారని, విద్యార్థులలో ప్రతిభను వెలికి తీయడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగ పడతాయని, విద్యార్థులందరూ క్రీడల్లో పాల్గొనడానికి ప్రోత్సహిస్తూ తగిన అవకాశాలు కళాశాలలో కల్పిస్తూ విద్యార్థులను అధ్యాపకులు ముందుకు తీసుకు వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చందన, క్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ఇంతియాజుద్దీన్ ఫారూకీ, క్రీడా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ జాహెద,ఏసిఓ శ్రీదేవి, డాక్టర్ నరేందర్ రెడ్డి,డాక్టర్ శ్రీహరి రెడ్డి,డాక్టర్ ఉపేంద్ర డాక్టర్ గోపాల్, డాక్టర్ చెన్నోజి విద్యార్థులు పాల్గొన్నారు.



# చాలీచాలని నీటి సరఫరా

**ప్రజలకు తప్పని ఇక్కట్లు**

**సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య**

**సమస్యలపై పంచాయతీ కార్యదర్శికి వినతి అందజేత**

**నీటి కోసం వాటర్ ట్యాంకర్లను ఆశ్రయించే పరిస్థితి**



యాచారం, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి): అరకొర మిషన్ భగీరథ నీటి సరఫరాతో వార్డు ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య అన్నారు. కురుమిద్దలో 7, 9 వార్డుల్లో నెలకొన్న ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో గ్రామపంచాయతి కార్యదర్శి మహేష్ కు నాయకులు వినతి అందజేశారు. అనంతరం అంజయ్య మాట్లాడారు. ఏడో వార్డులో మిషన్ భగీరథ నీటి సరఫరా అంతంత మాత్రమే ఉండడం తో ప్రజలు నీటి కోసం పడరాని పాట్లు పడుతున్నారన్నారు. నల్లాల ద్వారా చాలీచాలని నీరు రావడంతో బిందెడు నీళ్లు కూడా నిండని దయనీయ పరిస్థితి నెలకొందన్నారు. అరకొర నీటి సరఫరాతో నీటి కోసం వాటర్ ట్యాంకర్లను ఆశ్రయించే పరిస్థితి తప్పడం లేదన్నారు. గేట్ వాల్ ఏర్పాటుతో సమస్యను పరిష్కరించాలని అన్నారు. మరోవైపు తొమ్మిదో వార్డులో ఉన్న చేతి పంపు చెడిపోవడంతో చేతి పంపును బాగు చేసి సింగిల్ ఫేస్ మోటార్ బిగించాలన్నారు. సమీపంలో ఉన్న పౌల్ట్రీ ఫారంతో భరించలేని దుర్వాసన వస్తుందని దీంతో ఈగలు దోమలు విజృంభించి విష జ్వరాలతో ప్రజా ఆరోగ్యానికి విఘాతం కలిగిస్తున్నా యని అన్నారు. ప్రజారోగ్యం దృష్ట్యా ఈగల దోమల మందులు పిచికారి చేయించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు ప్రజలు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణపయ్యకు పూజలు

**మిత్ర మేళా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**

**పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం**

**ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం**



చేవెళ్ల ఆగస్టు 29(ప్రజా జ్యోతి): వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో వాడవాడలో కొలువుదీరిన గణపయ్య ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద ఆస్పత్రి సూపరిడెంటెడ్ రాజేంద్రప్రసాద్, స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్య క్రమంలో పాల్గొన్నారు. అలాగే వెంకటరమణ ఎంక్లేవ్ కాలనీలో మిత్ర మేళా యూత్ అసోసియేషన్ ఆధ్వర్య లో నిర్వహించిన గణనాథుని పూజా కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పాల్గొని పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వినాయ కుని పండుగను భక్తిశ్రద్ధలతో జరుపు కోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి విఘ్నాలు లేకుండా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి ఒక్కరిపై విగ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, అశోక్, జయసింహారెడ్డి, డాక్టర్ సోమశేఖర్, ముఖేష్, నరేష్, గంగి శివ, సాయి, ఆంజనేయులు, శ్రీకాంత్, శివ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ జండా ఎగరాలి

**స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలి**

**మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**





మహేశ్వరం, ఆగస్టు 29,(ప్రజా జ్యోతి) స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ జండా ఎగరాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం మండలం లోకల్ బాడీ ఎలక్షన్స్ దృష్ట్యా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి జరగబోయే లోకల్ బాడీ ఎలక్షన్ దృష్టిలో పెట్టుకొని నాయకులకు కార్యకర్తలకు సలహాలు సూచనలు చేస్తూ మండలంలో జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు నెంబర్లతో సహా ప్రతిఒక్క స్థానంలో ఒక్కరే అభ్యర్థి నిలబడాలి ఆ నిలబడ్డ అభ్యర్థిని గెల్పుకునే ప్రయత్నం చేయలన్నారు.అలాగే ఓటర్ లిస్ట్ ల విషయమై నాన్ లోకల్ ఓట్లను గుర్తించి ఎంపీడీవో గారికి నివేదిక అందజేసి వాటిని ఎట్టి పరిస్థితుల్లో తొలగించే విధంగా చర్యలు తీసుకోమని చెప్పామన్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్, మాట్లాడుతూ మా మహేశ్వరం మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి ఒక్క అభ్యర్థిని గెలిపించుని సబితా ఇంద్రారెడ్డి గారికిలి బహుమతిగా ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ , పిఎసిఎస్ వైస్ చైర్మన్ ది వెంకటేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ గణనాథుని దర్శించుకున్న టీజీవో అధ్యక్షులు ఎంబి కృష్ణ యాదవ్



శేరిలింగంపల్లి,ఆగస్టు 29 (ప్రజాజ్యోతి): ఖైరతాబాద్ శ్రీ వినాయక స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షు లు ఎం బి కృష్ణ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...ప్రజలు ఉద్యోగులు,అధికారులు, సుఖ సంతో షాలతో ఉండాలని ఆ గణనాథుని వేడుకున్నాము అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం బి కృష్ణ యాదవ్ టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు అఖిల భారత యాదవ మహాసభ మహిళా అధ్యక్షురాలు ఎంబి దుర్గా మాధవి యాదవ్ టీఎన్జీవో రాష్ట్ర నాయకులు శంకర్ హెూంగార్డ్ సంక్షేమ సంఘం నాయకుడు రాజేందర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలకు బీరువా, విద్యార్థులకు టై, అందజేత



శామీర్ పేట్, ఆగస్టు 29,(ప్రజాజ్యోతి) ప్రభుత్వ పాఠశాలకు బీరువా, విద్యార్థులకు టై లు అందజేయడం అందజేయడం అభినందనీయమని అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం అలియాబాద్ మున్సిపాలిటీ ఎస్సీ కాలనీ లోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అలియాబాద్ మాజీ ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, పాఠశాల కు బీరువా, విద్యార్థుల కు టైలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలంటే దాతలు సహకరించాలని గుర్క కుమార్ అన్నారు.ఈ కార్యక్రమం లో నాయకులు గాదె వెంకటేష్, గోపి, ఉపాధ్యాయురాలు, నిహారిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## అందెల నివాసానికి కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి



మహేశ్వరం, ఆగస్టు 29,(ప్రజా జ్యోతి) కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ పర్యటనలో భాగంగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు నివాసానికి విచ్చేసిన సందర్భంగా శ్రీరాములు ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

## డీజేలకు అనుమతులు లేవు

**శబ్ద కాలుష్యము నేరము**

**డిసిపి సి హెచ్ ప్రవీణ్ కుమార్**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఎల్ బి నగర్ జోన్ పరిధిలో గల డీజే నిర్వహకులతో ఎల్బీనగర్ జోన్ డిసిపి సిహెచ్ ప్రవీణ్ కుమార్, ఐపీఎస్ ఎల్బీనగర్ జోన్ డిసిపి ఆఫీసు నందు మీటింగ్ లో పాల్గొనడం జరిగింది. ఇందుమూలముగా డీజే నిర్వహకులకు గణేశ్ నిమజ్జనం సందర్బంగా కార్య క్రమాలు నిర్వహించడానికి ఎలాంటి అనుమతులు లేవు కనుక మైకులు పెట్టడం నేరము కనుక ఎలాంటి శబ్ద కాలుష్యము లేకుండా నిర్వహించాలని అన్నారు ఎవరైనా డీజే సౌండ్స్ పెడితే సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరుగుతుంది కనుక ఎట్టి పరిస్థితులలో డీజే కు అనుమతి లేదని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి సుమారు 50 మంది డీజే నిర్వాహకులు మరియు ఎల్బీనగర్ జోన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు

# గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలన్నీ పరిష్కరించాలి

**సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బ్రహ్మయ్య**

**పంచాయతీ కార్యదర్శికి సిపిఎం ఆధ్వర్యంలో వినతి**



**యాచారం, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** యాచారం గ్రామపంచాయతీకి అనుబంధ గ్రామాలైన యాచారం, గాండ్లగూడ, మొగుళ్ళ వంపులో ప్రజా సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి సమస్యల్ని పరిష్కరించాలని ఆ నాయకులు పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్యకి ఆ నాయకులు వినతిపత్రం అందజేశారు. సిపిఎం మండల కార్యదర్శి వారికి సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య మాట్లాడారు. గ్రామంలోని కోతుల, ఊరుకుక్కల బెడద నివారణ, వర్షాకాలంలో దోమ ల మందు పిచికారి, యాచారం గ్రామ పంచాయతీ పరిధిలోన పండ్లు,కూరగాయలు, పూల మార్కెట్ లకు ఒకే చోట స్థలం ఏర్పాటు, అన్ని వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, మూగ జీవాలకు గతంలో నిర్మించిన నీటితోట్లను అందుబాటులోకి తేవడం, బస్ బస్టాండ్ ఆవరణలో సిసి రోడ్డు నిర్మాణం, అంబేద్కర్ చౌరస్తాలో పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం, నిరుపయోగంగా ఉన్న ఎస్సీ కార్పొరేషన్ దుకాణాలను టెండర్ల ద్వారా కొనసాగించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది అందుబాటు, పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు, ఇళ్ళు స్థలాలు మంజూరు, వెంచర్లలో కేటాయించిన స్థలాలను ఫినిషింగ్ వేసి కబ్జాల నుండి కాపాడడం తో పాటు ఇతర ప్రజా సమస్యలన్నీ పరిష్కరించాలని వినతిలో కోరారు. వినతి అందజేసిన వారిలో పలువురు నాయకులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



**సికింద్రాబాద్ ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** బోయిన్ పల్లి పెన్షన్ లైన్ కు చెందిన షేక్ చాంద్ వైద్య సహాయం కోసం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు.ఆయన అభ్యర్థన మేరకు ప్రభుత్వం 2లక్షల50వేల ఎల్ఓసి మంజూరు చేసింది.ఈ మేరకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పికెట్ లోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బాధితుని కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు.గణేష్ నవరాత్రుల సందర్భంగా బోయిన్ పల్లి సంచారపురి కాలనీ,4వ వార్డు రాధిక కాలనీలలో గణనాధుని మండపాలను ఎమ్మెల్యే సందర్శించి,పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.అనంతరం మండపాల వద్ద నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే వెంట కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్,నాయకులు అరుణ్ యాదవ్,నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు.



**సికింద్రాబాద్ ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జంట నగరాల్లో ప్రసిద్ధి చెందిన సికింద్రాబాద్ లోని గణపతి దేవాలయాన్ని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేసారు.ఈ సందర్బంగా ఆలయ కమిటీ చైర్మెన్ ప్రభాకర్ యాదవ్,ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.న్యూ బోయినపల్లి ప్రభుత్వ బాలుర పాఠశాల సమీపంలోని విద్యా గణపతి ఆలయం ఆవరణలో రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర మండపాన్ని కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు,యాదవ సంఘం సభ్యులు మర్రి రాంరెడ్డి,పరిసర కాలనీ వాసులు పలువురు సందర్శించి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసారు.ఈ కార్యక్రమంలో అరుణ్ యాదవ్,ప్రభుగుప్తా,అశోక్ ముదిరాజ్,వర ప్రసాద్,రాజేష్ యాదవ్,మల్యాద్రి,రాముగౌడ్. నరేందర్ రెడ్డి,చంద్రశేఖర్,శశిధర్ యాదవ్,ఆలయ కమిటీ సభ్యులు ముకేశ్ యాదవ్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం..



**సికింద్రాబాద్ ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** విద్యార్థులు,క్రీడాకారులు ప్రముఖ క్రీడాకారుడు ధ్యాన్చందనం స్ఫూర్తిగా తీసుకొని జాతీయస్థాయిలో రాణించాలని ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కీర్తన యాదవ్ పిలుపు నిచ్చారు.హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి పురస్కరించుకుని బోయినపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో జాతీయ క్రీడాదినోత్సవాన్ని పాఠశాల ప్రిన్సిపల్ బానోతు లాలు నాయక్ తో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బం గా రాష్ట్ర,జాతీయ స్థాయిలో పాఠశాల విద్యార్థులు క్రీడారంగంలో మెడల్స్ సాధిం చేందుకు కృషిచేసిన వ్యాయమ పాధ్యాయుడు సుమన్,తెలుగు భాష మాధుర్యాన్ని తెలియజేస్తు పాటలు బోధించే తెలుగు ఉపాధ్యాయురాలు ఎల్లమ్మలను ఘనంగా సన్మానించారు.అదేవిధంగా జాతీయస్థాయిలో పాల్గొన్న క్రీడాకారులను సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేసారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతు హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధి రోహించాలని,రోజు వ్యాయామం,క్రీడల సాధన చేయాలన్నారు.క్రీడల వలన శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలిగి రోగ నిరోధక శక్తి పెరుగుతుం దన్నారు.విద్యార్థుల సమగ్రాభివృద్ధికి క్రీడల ప్రాధాన్యం,తెలుగు భాష వైభవం గురించి ప్రస్తావించి,విద్యార్థులు ఈ 2 రంగాల్లోను ముందుకు సాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పాఠశాల వార్డెన్ రెబెకా,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

